మైనర్లను పనిలో పెట్టుకోవద్దు

పెద్దపల్లి, జూన్12: బాల కార్మిక నిరోధ చట్టాన్ని పాటించాలని, మైనర్లను ఎట్టి పరిస్థితుల్లోనూ పనిలో పెట్టకోవద్దని కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ సూచించారు. అన్నారు. ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని ఇటుక బట్టీలు, హోటళ్లు, ఇతర వాణిజ్య వ్యాపార సంస్థల ప్రతినిధులతో సమావేశమై మాట్లాడారు. జిల్లాలోని అన్ని ఇటుక బట్టీలను తనిఖీ చేసి వలస కార్మికుల పిల్లలకు సంబంధించి ఏజ్ గ్రూప్ వారీగా ఆడిట్ నిర్వహించి రిపోర్ట్ సమర్పించాలని అధికారులను ఆదేశించారు. వలస కార్మికుల పిల్లల పూర్తి బాధ్యత సదరు యాజమాన్యాలు తీసుకోవాలని సూచించారు. పని ప్రదేశంలో వలస కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పించాలని, వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు. జిల్లా సంక్షేమ అధికారి రవూఫ్ ఖాన్, డీసీపీవో కమలాకర్, పెద్దపల్లి సీఐ కృష్ణ, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ రామ్మోహన్, జూనియర్ అసిస్టెంట్ జే రాములు, అధికారులు, ఇటుక బట్టీలు, హోటల్, కిరాణ, క్లాత్ స్టోర్స్ యూనియన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళికలు సిద్ధం చేయాలి..

మంథని, జూన్ 12: మంథనిలోని శ్రీ మహాలక్ష్మి దేవాలయ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ అధికారులకు సూచించారు. మహాలక్ష్మి దేవాలయాన్ని కలెక్టర్ ముజామ్మిల్ఖాన్ సందర్శించారు. మంథని ఆర్డీవో హనుమానాయక్ కలెక్టర్‌కు స్వాగతం పలికారు. అనంతరం ఆయన రావుల చెరువు కట్టను సందర్శించారు. రావుల చెరువుకట్టపై సుందరీకరణ పనులు చేపట్టాలన్నారు. గ్రీనరీ ఏర్పాటు చేయడంతో పాటు మినీ ట్యాంక్ బండ్ లాగా అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేయాలని, లైటింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయాలన్నారు. పురావస్తు శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ శ్రీమహాలక్ష్మి దేవాలయం ఆడిటోరియం అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేసి సమర్పించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆలయానికి వచ్చిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ఖాన్‌ను ఆలయ ఈవో సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాజయ్యతో పాటు దేవాదాయ, రెవెన్యూ శాఖల అధికారులు, ఆలయ పూజారులు పాల్గొన్నారు.

లాటరీ పద్ధతిన సీట్ల కేటాయింపు

పెద్దపల్లి, జూన్12: జిల్లాలో బెస్ట్ అవైలబుల్ స్కూళ్లోల ప్రవేశాలకు సీట్ల కేటాయింపు లాటరీ పద్ధతిన పారదర్శకంగా పూర్తి చేశామని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే అరుణ శ్రీ తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం బెస్ట్ అవైలబుల్ స్కూళ్లలో ప్రవేశాలకు సీట్ల కేటాయింపు ప్రక్రియను లాటరీ పద్ధతిన ఎంపిక చేశారు. మొత్తం 143 సీట్లకు ఎంపిక చేయగా 10 శాతం అదనంగా మరో 14 సీట్లు రిజర్వ్‌లో ఉంచామని తెలిపారు. జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి నాగలైశ్వర్, డీఈవో మాధవి, గురుకుల ప్రిన్సిపాల్ కో -ఆర్డినేటర్ జేజే థెరిస్సా, తదితరులు పాల్గొన్నారు.

బల్దియా ఆఫీస్‌లో తెరుచుకున్న ప్రత్యేక కౌంటర్లు

కోల్‌సిటీ, జూన్ 12: రామగుండం నగర పాలక సంస్థలో అభయహస్తం దరఖాస్తులకు మోక్షం లభించింది. అభయ హస్తంలో భాగంగా గృహజ్యోతి, వంట గ్యాస్ సబ్సిడీ అర్హత ఉండి పొందలేని అనేక మంది లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించేందుకు బుధవారం నుంచి నగర పాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్ ప్రత్యేక కౌంటర్లను అందుబాటులోకి తీసుకవచ్చారు. కార్పొరేషన్ ప్రజలకు ఈ కౌంటర్లు నిరంతరం అందుబాటులో ఉంటాయనీ, 200 యూనిట్ల లోపు ఉచిత కరెంటు, వంట గ్యాస్ సబ్సిడీ కోసం అర్హులైన వారు తమ ఆధార్ కార్డు, తెల్ల రేషన్ కార్డు జిరాక్స్‌లను తీసుకవచ్చి కార్యాలయంలోని ప్రత్యేక కౌంటర్‌లో అందజేయాలని సూచించారు. నగరంలోని ఆయా డివిజన్ల నుంచి అనేక మంది కార్యాలయానికి వచ్చి మళ్లీ దరఖాస్తులు సమర్పించారు. కొందరైతే ఇప్పటికి మూడుసార్లు దరఖాస్తు పెట్టినా ఆన్‌లైన్ చేయడం లేదనీ, దీనితో యథావిధిగా కరెంటు బిల్లులు వస్తున్నాయంటూ సిబ్బందిని నిలదీశారు.

పోచమ్మ ఆలయానికి ట్రాక్టర్ల క్యూ

ఓదెల, జూన్ 12: ఓదెల మల్లన్న ఆలయ ఆవరణలోని పోచమ్మ ఆలయం వద్ద బుధవారం ట్రాక్టర్ల సందడి కనిపించింది. వానకాలం సాగు పనులు ప్రారంభానికి ముందు ట్రాక్టర్లకు ఇక్కడి ఆలయంలో పూజలు చేయడం అనవాయితీ. ఈ నేపథ్యంలో ట్రాక్టర్ అసోసియేషన్ నాయకులు 41 ట్రాక్టర్లతో ర్యాలీగా ఆలయానికి తరలివచ్చారు. అమ్మవారి సన్నిధిలో పూజలు చేయించి, సల్లంగా సూడాలని వేడుకున్నారు. ఈ యేడు పంటలు బాగా పండాలని మొక్కులు చెల్లించుకున్నారు.

ఆలయాల్లో ఎమ్మెల్యే పూజలు

ఎలిగేడు, జూన్ 12: రేణుకా-ఎల్లమ్మ బోనాల సందర్భంగా ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు బుధవారం ఎలిగేడులో అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సామ రాజేశ్వరరెడ్డి, కోరుకంటి వెంకటేశ్వరరావు, బూర్ల వెంకటసత్యం, రంగుశ్రీనివాస్, బుర్ర శ్రీనివాస్, అడ్డగుంట శ్రీనివాస్, తిరుపతితో పాటుగా పలువురు గ్రామస్థులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పెద్దపల్లిరూరల్, జూన్ 12: కాపులపల్లిలో జరిగిన బీరన్న ఉత్సవాల్లో ఎమ్మెల్యే విజయరమణారావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో బొంపల్లి ఎంపీటీసీ యేడెల్లి శంకర్, అఖిల భారత యాదవ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సందనవేని రాజేందర్ యాదవ్, నల్లపు తిరుపతి, మల్తేష్, చిక్కయ్య, సాయి, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనం

రామగిరి, జూన్ 12:కల్వచర్ల ప్రభుత్వ పాఠశాల 2007-08 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు బుధవారం ఆత్మీయ సమ్మేళనం ద్వారా కలుసుకున్నారు. సెంటినరీ కాలనీనా కమ్యూనిటీ హాలు ఇందుకు వేదికైంది. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి, మాజీ సర్పంచ్ గంట పద్మ, ఉపాధ్యాయులు రాజేశ్వర రావు, రవీందర్ రెడ్డి, లక్ష్మణ్, రమేశ్, కుమార్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు

PUBLIC NOTICE

I, issue the Public Notice on behalf of SHRIRAM FINANCE LTD Godavarikhani Branch as under:

Sri Arepelli Satyanarayana S/o Komuraiah R/o Gandhinagar, Godavarikhani of Ramagundam Mandal of Peddapalli District needs loan by mortgaging the below mentioned property and the Finance Company also accepted for the same after verifying all the relevant documents with regard to the above said property.

SCHEDULE OF THE PROPERTY

ACC roofed house bearing H.No. 20-2-571 & 572 constructed in the open land in to an extent of 56.00 Square yards situated at Gandhinagar locality of Godavarikhani of Ramagundam Mandal of Peddapalli District bounded as under:

East : Road
West : House of Ramagiri Chandraiah bearing H.No. 20-2-574
North : 5 feet dead end way
South : House of Shanigarapu Ellaiah bearing H.No. 20-2-570

It is hereby informed that if any one has any objection with respect to the above property, please contact within 3 days from the date of notice with proper evidence, in default, SHRIRAM FINANCE LTD, Godavarikhani Branch will release the loan amount treating that there is no objection from anybody and no objection will be entertained thereafter.

Sd/- **Pettem Srinivas,** Advocate
Godavarikhani. Mobile No. 98494 28033

నేడు సెకండరీ గ్రేడ్ టీచర్ల సర్టిఫికెట్ల పరిశీలన

పెద్దపల్లి కమాన్, జూన్ 12 : సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల సర్టిఫికెట్లను గురువారం పరిశీలించనున్నట్లు డీఈవో డీ మాధవి ఒక బుధవారం ప్రకటనలో తెలిపారు. సెకండ్ గ్రేడ్ ఉపాధ్యాయులు స్కూల్ అసిస్టెంట్ క్యాడర్‌లో రెండు లేదా అంతకన్నా ఎక్కువ సీనియార్టీ లిస్టులో పేరు ఉన్న వారు ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో పాటు తమ సర్వీస్ బుక్‌తో గురువారం ఉదయం 10 గంటలకు డీఈవో కార్యాలయంలో ధ్రువీకరణ పత్రాల పరిశీలన కార్యక్రమానికి హాజరు కావాలని డీఈవో పేర్కొన్నారు.

తెరుచుకున్న స్కూళ్లు

పెద్దపల్లి కమాన్ : విద్యార్థులకు పూలు ఇచ్చి స్వాగతం పలుకుతున్న ఉపాధ్యాయులు

బడిబాట పట్టిన విద్యార్థులు స్వాగతం పలికిన ఉపాధ్యాయుల

పెద్దపల్లి కమాన్, జూన్ 12 : విద్యాలయాల వేసవి సెలవులకు తెరపడింది. బడి గంట మోగింది.. బాలబాలికలందరూ బడి బాట పట్టారు. జిల్లాలోని కేంద్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు బుధవారం తెరుచుకున్నాయి. విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఎస్ఎంసీ చైర్మన్లు పూలు అందజేసి స్వాగతం పలికారు. జూన్ 6న ప్రారంభమైన బడిబాట కార్యక్రమంలో భాగంగా విద్యాశాఖాధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న సౌకర్యాలు, ఆంగ్లంలో బోధన, మధ్యాహ్న భోజనం తదితర అంశాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ విద్యార్థులను ప్రభుత్వ బడుల్లో చేర్పించేందుకు కృషి చేస్తున్నారు. ఈ విద్యాసంవత్సరంలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో 875 మంది విద్యార్థులు కొత్తగా ప్రవేశాలు పొందినట్లు డీఈవో మాధవి తెలిపారు. ఈ నెల 19 వరకు బడిబాట కార్యక్రమం కొనసాగుతుందని, మరో నాలుగు రోజుల్లో జిల్లాలోని పలు పాఠశాలల విద్యార్థులకు ఉదయం పూట అల్పాహారం పంపిణీ ప్రారంభమవుతుందని వెల్లడించారు. అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్స్ అందజేసినట్లు తెలిపారు. జూలై1 నుంచి నూతన పాఠ్యాంశాలను ప్రారంభిస్తామని చెప్పారు. అప్పటి వరకు గత విద్యాసంవత్సరంలోని బేసిక్స్ (బ్రిడ్జి కోర్సు) పాఠాలను బోధిస్తారని వివరించారు. తొలి రోజు మండల విద్యాధికారులు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో సమావేశమయ్యారు. ఈ ఏడాది నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో అమలయ్యే అంశాలపై చర్చించారు. పెద్దపల్లి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు స్కూల్ ప్రత్యేకాధికారి, జిల్లా సహకార అధికారి శ్రీమాల పూలు అందజేసి స్వాగతం పలికారు.

జూలపల్లి మండలంలో..

జూలపల్లి, జూన్ 12 : జూలపల్లి ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో అమ్మ ఆదర్శ పనులు పరిశీలించారు. మధ్యాహ్నం వేళలో అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు సహపంక్తి భోజనాలు చేశారు. ఇక్కడ మండల ప్రత్యేకాధికారి రంగారెడ్డి, ప్రధానోపాధ్యాయులు సరస్వతి, లక్ష్మణ్, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మంథని/మంథని రూరల్, జూన్ 12: మంథని పట్టణంతో పాటు మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు తెరుచుకున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఏకరూప దుస్తులు రెండు జతలు, ఒకటి నుంచి పదో తరగతి విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, 6-10వ తరగతి విద్యార్థులకు నోట్ పుస్తకాలు ప్రభుత్వం ద్వారా సరఫరా అయ్యా యి. వీటిని ఆయా పాఠశాలల్లో పిల్లలకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అందజేస్తున్నారు. తొలి రోజు కావడంతో విద్యార్థుల నామ మాత్రంగా హాజరయ్యారు.

కమాన్‌పూర్‌లో..

కమాన్‌పూర్, జూన్ 12: కమాన్‌పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మామిడి తోరణాలతో అలంకరించి ఉపాధ్యాయులు విద్యార్థులకు పూలు అందజేసి స్వాగతం పలికారు. ఇల్లందుల విజయ్‌కుమార్ కమాన్‌పూర్ పాఠశాలకు హెచ్ఎంగా, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడిగా బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

పాఠ్యపుస్తకాలు, దుస్తుల పంపిణీ

కాల్వశ్రీరాంపూర్, జూన్12 : ఇద్లాపూర్‌లో బడిబాట ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాఠ్యపుస్తకాలతో పాటు, దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమం లో హెచ్ఎం వొల్లె శ్రీనివాస్, ఉపాధ్యాయ సిబ్బంది శంకర్, మమత, సరోజ, అంగన్‌వాడీ టీచర్ సిద్దం శారద, తదితరులు పాల్గొన్నారు.

ఓదెల, జూన్ 12: మండలంలోని పలుపాఠ శాలల్లో విద్యార్థులకు ఉచిత పుస్తకాలు, యూనిఫాం లను బుధవారం పంపిణీ చేశారు. ఓదెల హైస్కూల్ విద్యార్థులతో పాటు పలు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న సామాగ్రిని పంపిణీ చేశారు. ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు అందించినట్లు విద్యా అధికారులు తెలిపారు. కార్యక్రమాల్లో ఆర్‌పీలు ఓంకార్, తిరుపతి, రాజేందర్, రజిత, హెచ్ఎం పద్మ, ఎస్ఎంసీ మాజీ చైర్మన్ ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు, ఏఏపీ వీవో చైర్మన్ రాధిక, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాలు దుస్తుల పంపిణీ

ఎలిగేడు, జూన్ 12: మండల కేంద్రంలోని హైస్కూల్‌లో విద్యార్థులకు ఎంపీపీ తానిపర్తి స్రవంతి ఆధ్వర్యంలో పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, యూని ఫాం(ఏకరూప దుస్తు)లను పంపిణీ చేశారు. ఎంపీ డీవో భాస్కర్‌రావు, ఎంపీవో అనిల్ రెడ్డి, హెచ్ఎం దేవేందర్‌రావు, విద్యార్థులు పాల్గొన్నారు. సుల్తాన్ పూర్ హైస్కూల్‌లో పేరెంట్స్-టీచర్స్ సమావేశం ఏర్పాటు చేశారు. పాఠశాల అభివృద్ధి, సమస్యల పరిష్కారంపై చర్చించి, ప్రత్యేకంగా తీర్మానాన్ని ప్రవేశ పెట్టి ఆమోదించారు. ఎంపీపీ తానిపర్తి స్రవంతి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ వీవో సిరికొండ భాగ్య లక్ష్మి, మాజీ సర్పంచ్ వెంకటేశ్వరరావు, హెచ్ఎం నరేంద్రాచారి, అప్పిడి సంతోష్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వెల్‌కమ్ టు స్కూల్

రామగిరి, జూన్ 12: రత్నాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహించిన వెల్కమ్ టు స్కూల్ కార్యక్రమంలో ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్ పాల్గొన్నారు. స్కూల్ ప్రారంభోత్సవం సందర్భంగా విద్యార్థులకు స్వాగతం పలికారు. నూతనంగా పాఠశాలలో 15 మంది పిల్లలకు ప్రవేశాలు కల్పించారు. యూనిఫామ్‌లు, నోట్‌బుక్స్ అందించారు. హెచ్ఎం వేగోలపు సదానందం గౌడ్, ఏఏపీసీ చైర్మన్ మన్నాల స్రవంతి, కార్యదర్శి రమ్య, స్పెషల్ ఆఫీసర్ సమ్మిరెడ్డి, మాజీ సర్పంచ్ లింగయ్య, మండల ఆర్గనైజింగ్ సెక్రెటరీ సంతోష్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల తనిఖీ

మండల ప్రత్యేక అధికారి పీ.శ్రీనివాస్, ఎంపీడీవో శైలజారాణి కస్తూర్బా పాఠశాల, ఉప్పట్ల కేసారంలోని ఎంపీపీఎస్ పాఠశాలలను సందర్శించారు.

పాఠశాల సందర్శన

ముత్తారం, జూన్ 12: మచ్చుపేట ప్రైమరీ పాఠశాలను మండల ప్రత్యేకాధికారి ప్రవీణ్ కుమార్ రెడ్డి సందర్శించారు. పాఠశాలలో సదుపాయాలను పరిశీలించారు. మండల కేంద్రంలో ఎస్ఐ మధుసూధన్ రావు, ఎంపీడీవో లలిత విద్యార్థులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఇక్కడ ఎంపీవో వేణుమాధవ్, హెచ్ఎం పద్మ, కార్యదర్శులు సంతోష్, సంధ్య పాల్గొన్నారు.

మంథని : విద్యార్థులకు యూనిఫాం అందజేస్తున్న ఉపాధ్యాయులు

పాలకుర్తి : మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ అరుణశ్రీ

విద్యార్థులతో కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్

అన్ని సౌకర్యాలు కల్పించాలి

పెద్దపల్లిరూరల్/పెద్దపల్లి కమాన్, జూన్ 12: సర్కారు స్కూళ్ల విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ ముజామ్మిల్ఖాన్ సూచించారు. రాఘవాపూ జడ్పీ ఉన్నత పాఠ శాలను కలెక్టర్ బుధవారం సందర్శించారు. పాఠశాలలో చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాల పనుల వివరా లు అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ప్రధాన ద్వారానికి గేటు లేదని చెప్పడంతో స్పందించిన కలెక్టర్ ఎంత ఖర్చు అవుతుందని తెలుసుకొని అప్పటికప్పుడే రూ. 50 వేల చెక్కును హెచ్ఎం హన్మంతుకు అందజేశారు. విద్యార్థుల చదువు, మధ్యాహ్న భోజన విషయంలో రాజీ పడేది లేదని, తప్పని సరిగా నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు.

మెరుగైన విద్యనందించాలి

ప్రతి విద్యార్థికి మెరుగైన విద్యనందించాలని జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి మొహమ్మద్ మేరాజ్ మహ్మద్ అన్నారు. పెద్దపల్లి పట్టణంతో పాటు మండలంలోని మైనార్టీ గురుకుల పాఠశా లలను జిల్లా సంక్షేమాధికారి సందర్శించారు. పాఠశాలకు వచ్చిన విద్యార్థులకు స్వాగ తం పలికారు. కాసేపు విద్యార్థులతో ముచ్చటించారు.

ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

సుల్తానాబాద్ రూరల్,జూన్ 12:విద్యార్థులు అంకిత భావంతో చదువుకొని ఉన్నత శిఖరా లను అధిరోహించాలని డీఈవో మాధవి సూచించారు. ఐతరాజ్‌పల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడి బాటలో భాగంగా నూత న విద్యా సంవత్సర ప్రారంభ కార్యక్రమం ఘనంగా జరిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో దివ్యాదర్శన రావు, ఎంఈవో సురేందర్, పంచాయతీ రాజ్ ఏఈ సతీశ్‌లతో పాటు తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

పాలకుర్తి, జూన్12: బసంత్‌నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను అదనపు కలెక్టర్(స్థానికసంస్థలు) అరుణశ్రీ సందర్శించారు.ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, భోజనం, ఉచితంగా పాఠ్యపుస్తకాలు, యూనిఫాం అందజేస్తున్నామని తెలిపారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్ భోజనం చేశారు. పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ గంగాధరి రమేష్‌గౌడ్, జడ్పీటీసీ కందుల సంధ్యారాణి, ఎస్ఎంసీ చైర్మన్ సత్యవతి, జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, ఎంపీడీవో పీ శశికళ, ఎంఈవో రాజయ్య, ఎంపీవో షబ్బీర్‌పాషా హెచ్ఎం గాయత్రి పాల్గొన్నారు.

సర్కారు స్కూళ్లలో నాణ్యమైన విద్య

మంథని రూరల్, జూన్ 12: సర్కారు స్కూళ్లలో నాణ్యమైన విద్య అందుతుందని జడ్పీ సీఈవో నరేందర్ అన్నారు. అమ్మ ఆదర్శ పాఠ శాల కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని కన్నాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్తి చేసిన మౌలిక సదుపాయాలను ప్రారంభించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు హరిప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండ శంకర్, డీఎల్‌పీవో శంకర్, సింగిల్ విండో వైర్మన్ కొత్త శ్రీనివాస్, ఎంపీడీవో పూర్ణచందర్, డీపీఎం సునంద, ఎంఈవో దాసరి లక్ష్మి, ఏఈ అనుదీప్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ సభ్యుడు గుడిసె గట్టయ్య, వీవో అధ్యక్షురా లు రమ, హెచ్ఎం మంథని మధు, రాధిక పాల్గొన్నారు.

స్కూల్ యూనిఫాంలు పంపిణీ

యూనిఫాం అందజేస్తున్న అధికారులు

ధర్మారం,జూన్12: మండలంలోని పలు స్వశక్తి సంఘాల గ్రూపు మహిళలు కుట్టిన స్కూల్ యూనిఫాంలను అధికారులు విద్యార్థులకు పంపిణీ చేశారు.మేడారం,మల్లాపూర్ గ్రామాలలోని మహిళా సంఘాల సభ్యులు 54 ప్రభుత్వ పాఠశాలలకు 3,681 యూనిఫాంలు కుట్టి మండల విద్యాశాఖకు అప్పగించారు. నల్ల లింగయ్యపల్లి ప్రాథమిక పాఠశాలలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, ధర్మారం జడ్పీ ఉన్నత పాఠశాలలో ఎంఈవో ఛాయాదేవి వేర్వేరుగా స్కూల్ యూనిఫాంలను విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పీఆర్ ఏఈ రాజశేఖర్,ఎంపీవో రమేష్ సెర్ప్ ఏపీఎం దేవరకొండ తులసి మాత,నల్లలింగయ్యపల్లి పీఎస్ హెచ్ఎం దుంపేటి రాజేశం,జీపీ కార్యదర్శి శంకర్, సెర్ప్ సీసీ స్వామి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి చైర్ పర్సన్ అంజలి, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జెన్కో ఉద్యోగులను బదిలీ చేయొద్దు

జ్యోతినగర్(రామగుండం), జూన్ 12: రామగుండంలోని 62.5మెగావాట్ల బీ థర్మల్ విద్యుత్ కేంద్రంలో పనిచేస్తున్న ఉద్యోగులు, కార్మికులను బదిలీ చేయొద్దని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ జెన్‌కో డైరెక్టర్‌ను కోరారు. ఈ మేరకు బుధవారం హైదరాబాద్‌లోని జెన్‌కో రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో డైరెక్టర్, హెచ్ఆర్ అజయ్, లక్ష్మయ్యలను కలిశారు. ప్లాంటు స్థానంలో నూతనంగా 800మెగావాట్ల విద్యుత్ ప్లాంటు ఏర్పాటు కానుందని ,ఈ క్రమంలో ఉద్యోగులను ఇక్కడి నుంచి మరోచోటుకు బదిలీ చేయకుండా ఆదేశాలు జారీ చేయాలన్నారు. జెన్‌కో డైరెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.

సివిల్ సప్లై గోదాం ఏర్పాటు చేయాలి

రామగుండం ప్రాంతంలో సివిల్ సప్లై గోదాం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాగూర్ సివిల్ సప్లై కమిషనర్ డీఎస్ చౌహాన్‌ను కోరారు. ఇక్కడ కార్పొరేటర్ పెద్దెల్లి తేజస్విని ప్రకాశ్, నాయకులు తాళ్లల్లి యుగేందర్, లారీ అసోసియేషన్ నాయకులు ఉన్నారు.

ఎన్టీపీసీ ప్లాంట్‌లో కాంట్రాక్ట్ కార్మికుడు మృతి

జ్యోతినగర్, జూన్ 12: రామగుండం ఎన్టీపీసీలోని యూనిట్ 6 ఏహెచ్‌పీ విభాగంలో పనిచేసే ఒడిశాకు చెందిన అర్జున్ మారండి(37) అనే కాంట్రాక్ట్ కార్మికుడు బుధవారం ప్లాంటులో కిందపడి మృతి చెందాడు. తోటి కార్మికులు తెలిపిన వివరాల ప్రకారం యూనిట్ 6 ఆర్‌అండ్‌ఎం ప్యాకేజీలో కొత్తగా నిర్మిస్తున ఈఎస్‌పీ నిర్మాణంలో సబ్ కాంట్రాక్ట్ పనులు చేపడుతున్న ప్రభాత్ ఇంజినీరింగ్ వర్క్‌లో పనిచేస్తున్న అర్జున్ మారండి ఉదయ షిఫ్ట్‌కు హాజయ్యాడు. ఈఎస్‌పీ పాస్ డీ వద్ద విధులు నిర్వహిస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు 17మీటర్ల ఎత్తు నుంచి 10 మీటర్ల కిందపడ్డారు. తలకు బలమైన గాయం, శరీరంలోని అవయవాలు తీవ్రంగా గాయపడడంతో మృతిచెందాడు. ప్లాంటులోనే ఘటనా స్థలం వద్ద ఇతర రాష్ట్రాలకు చెందిన తోటి కార్మికులు మృతదేహాన్ని అక్కడి నుంచి తరలించకుండా అధికారులతో నిరసన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని ఆందోళన చేపట్టారు.అధికారులు శాంతింప చేయడంతో మృతదేహాన్ని ఎన్టీపీసీ టౌన్‌షిప్‌లోని ధన్వంతరి దవాఖానకు తరలించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గోదావరిఖని ప్రభుత్వ ఏరియా దవాఖానకు తరలించారు.

మృతుని కుటుంబానికి రూ. 50లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

బాధిత కుటుంబానికి రూ. 50లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని ఎన్టీపీసీ కాంట్రాక్ట్ కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎన్టీపీసీ ఏజీఎం హెచ్ఆర్, సంబంధిత ప్రభాత్ ఇంజినీరింగ్ కంపెనీకి ఎన్టీపీసీ కాంట్రాక్ట్ కార్మిక సంఘాల యునైటెడ్ ఫోరం నాయకులు వినతిపత్రం అందజేశారు. ఇక్కడ యునైటెడ్ ఫోరం నాయకులు నాంసాని శంకర్, చిలుక శంకర్, చందర్, శ్రీనివాస్, భూమయ్య, రాజమల్లయ్య, టీ శ్రీనివాస్, ఆర్ లక్ష్మన్, తదితరులు ఉన్నారు.

బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

ఎన్టీపీసీలో మృతిచెందిన కాంట్రాక్ట్ కార్మికుడి మృతిపై బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకులు తోకల రమేశ్ డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి రూ. 50 లక్షల ఎక్స్‌గ్రేషియా చేల్లించాలని డిమాండ్ చేశారు.

బాధిత కుటుంబానికి పరిహారం ఒప్పందం

ఎన్టీపీసీ ప్లాంటులో మృతిచెందిన అర్జున్ మారండి బాధిత కుటుంబానికి పరిహారం చెల్లింపుపై ఒప్పందం కుదిరింది. ఎన్టీపీసీ కాంట్రాక్ట్ కార్మిక సంఘాల యునైటెడ్ ఫోరం, ప్రభాత్ ఇంజినీరింగ్ కంపెనీ యాజమాన్యంతో జరిగిన చర్చల్లో ఒప్పందం కుదురింది. మృతుడికి ఎన్టీపీసీ నుంచి వచ్చే బీమా రూ. 10లక్షలు, కాంట్రాక్టర్ ద్వారా ఎక్స్‌గ్రేసియా రూ. 6లక్షలు, బాధిత కుటుంబంలో ఒక్కరికి ఉద్యోగం, మృతదేహం దహన సంస్కారాలకు రూ. లక్ష, మృతదేహా